# అక్రమ కట్టడాలపై మౌనమేల..?



-పెద్ద ఎత్తున చేతులు మారిన ముడుపులు

-చట్టం ఉన్నోడి చుట్టమాయె..

8 లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 07 | జూలై | 2025
పేజీలు : 8

# పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలి





**-పారదర్శకంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు**
**-ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు**
**-మధిర మండలంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ప్రజాపక్షం/ మధిర :** పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని ప్రతి పేద వాడు సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మధిరలో పర్యటించి మధిర ట్యాంక్‌బండ్ వద్ద రూ. 6.45 కోట్లతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్దిదారులకు మంజూరు పత్రాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి అవకాశం అందించారని ఆయన తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఐదు లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం తొలి విడతలో రూ. 22,500 కోట్లు ఖర్చు చేస్తూ

మిగతా 2లో..

## పేదల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**
**- రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశాం**
**- రూ.9వేల కోట్ల రైతు భరోసా జమచేశాం**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**- ఇందిరమ్మ ఇళ్ల హక్కుపత్రాలు,పట్టాలు పంపిణీ చేసిన మంత్రి**
**- రూ.5కోట్ల అంచనాలతో రెండు హై లెవల్ బ్రిడ్జీలకు శంకుస్థాపన**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, తొలివిడతలో భాగంగా ఆడపడుచులకు తొలి ఏకాదశి కానుకగా ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాలు, ఇంటి పట్టాలు అందిస్తున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ,చుంచుపల్లి మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు 2490 హక్కు పత్రాలు, ఎస్‌టిఆర్,మాయాబజార్ నిర్వాసితులకు 600 ఇండ్ల స్థలాల పట్టాలను ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ తొలి ఏకాదశి నాడు ఆడ పడుచులకు

మిగతా 2లో..

# ఉద్యోగ అవకాశాలు లేవు.. పదవి విరమణలే...






**-మోడీ నేతృత్వంలో అలీన విధానానికి తిలోదకాలు**
**-సిపిఐ నగర మహాసభలో బాగం**
**-సిపిఐ జెండాను ఆవిష్కరించి, సభను ప్రారంభించిన పువ్వాడ**
**-జెడ్పి సెంటర్ నుంచి భారీ ప్రదర్శన**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో రిటైర్‌మెంట్స్ తప్ప రిక్రూట్‌మెంట్స్ లేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పన కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు దారాదత్తం చేయడంతో కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం నగర ఐదవ మహాసభ ఆదివారం సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో జరిగింది. సభకు ముందు నగరంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యమైందని దేశ సంపదను ప్రైవేటుకు దారాదత్తం చేయడంలో మోడీ రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. అలీన విధానానికి కేంద్ర ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అడుగులకు మడుగులొత్తుతున్నారని, యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తున్న ట్రంప్‌తో ప్రపంచానికి ఇబ్బందికర పరిస్థితులు దాపురించాయన్నారు. అటువంటి ట్రంప్‌కు మోడీ ఏజెంట్‌గా మారాడని హేమంతరావు విమర్శించారు. మోడీ పాలనలో కార్పొరేట్లు తప్ప సామాన్యులెవరు సుఖంగా లేరని పదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు 114 శాతం పెరిగాయని తలసరి ఆదాయం తగ్గి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోమ్ నగరం

మిగతా 2లో..

# పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలి




**(మొదటిపేజీ తరువాయి)**

4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామన్నారు. గతంలో చేసిన పాద యాత్రలో ప్రజల బాధలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 93 లక్షల రేషన్‌కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రూ. 500 గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్దులు, దివ్యాంగులకు పింఛన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామన్నారు. గురుకులాల్లో 40 శాతం డైట్ ఛార్జీలు పెంచినట్లు, 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు.రాజీవ్ యువ వికాసం క్రింద ఎనిమిది వేల కోట్లతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం క్రింద పది లక్షల వరకు పరిమితి పెంచినట్లు ఆయన తెలిపారు. చిన్న పిల్లల నుంచి వృద్దుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ అందించామన్నారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, రైతులకు రైతు భరోసా పెట్టుబడి సాయం పథకం క్రింద ఎకరానికి రూ. 12వేలు అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం క్రింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కొక్క కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకొచ్చేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మధిర ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం నుంచి దశల వారీగా ఐదు లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



**(మొదటిపేజీ తరువాయి)**

ఇండ్ల మంజూరీ పత్రాలు అందజేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమకు ఇళ్లు రాలేదని ఏ ఒక్కరూ నిరాశ చెందనవసరం లేదని, అర్హతున్న ప్రతీ ఒక్కరికీ ఇంటిని నిర్మించిన ఇచ్చే బాధ్యత మాదే అన్నారు. తొలివిడతగా రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇల్లు మంజూరూ చేశామని, అందులో 2 లక్షల ఇళ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, 1 లక్ష ఇళ్లకు లబ్దిదారుల ఎంపిక పూర్తయిందని, మరికొన్నింటికి ఎంపిక జరగాల్సి ఉందన్నారు. భవిష్యత్‌లో గడిలేని గ్రామం ఉంటుందేమోగానీ ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు ఉండదన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వనిబంధనల ప్రకారం వారివారి ఖాతాల్లో నగదు జమవుతోందన్నారు. ఇళ్లు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే దళారులను నమ్మొద్దని, ఎవ్వరికీ ఒక్క పైసా కూడా ఇవ్వొద్దని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక మహిళలకు ఉచితబస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలెండర్, సన్నబియ్యం, రేషన్ కార్డులపంపిణీ రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతు భరోసా క్రింద ఏటా రూ.12 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేవలం 17వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తే, అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 21వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. ఆ నాటి బిఆర్ఎస్ పాలన స్వప్రయోజనాల కోసం సాగిందని, ప్రజలు, రైతుల ప్రయోజనాలు తాకట్టుపెట్టిందని మండిపడ్డారు. తెలంగాణ నీటి నిల్వలను పక్క రాష్ట్రానికి అప్పనంగా కట్టబెట్టే కుట్రకు శ్రీకారం చుట్టిందే బిఆర్ఎస్ పాలకులన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విషం కక్కుతున్నాయన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కళ్లబొల్లి మాటలు చెప్పి కాలం గడిపిన బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్‌కు వచ్చేది గుండు సున్నానే అన్నారు. ప్రజాప్రభుత్వాన్ని నిలబెట్టుకున్న ప్రజల నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సుపరిపాలన అందించేదుకు నిరంతరం పాటుపడతామని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చినమాటను నిలబెట్టుకుంటామని అన్నారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం రూప్లా తండా వద్ద, చింతపెంటిగూడెం గ్రామాల్లో రూ.5 కోట్ల అంచనాలతో నిర్మించ తలపెట్టిన రెండు హై లెవల్ వంతెలను ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు లేవు.. పదవి విరమణలే...









**(మొదటిపేజీ తరువాయి)**

తగలబడుతుంటే నిరో చక్రవర్తి పిడేల్ వాయించినట్లు దేశ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మోడీ విదేశీ పర్యటనలలో మునిగి తేలుతున్నాడని హేమంతరావు తెలిపారు. మతోన్మాద బిజెపితో దేశ భవిష్యత్తుకు ప్రమాదమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి 18 మాసాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, హామీల అమలుకు వెంటనే పూనుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్‌కు సిపిఐ కట్టుబడి ఉందన్నారు. బిజెపి అధికారం కోసం కలలు కంటుందని చైతన్యవంతమైన తెలంగాణలో బిజెపి కల నెరవేరదన్నారు. పట్టణీకరణ పెరుగుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు. కమ్యూనిస్టుల కారణంగానే ఖమ్మంకు ప్రశాంత నగరంగా పేరు వచ్చిందని హేమంతరావు తెలిపారు. పార్టీ విస్తరణే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.

### సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు : పువ్వాడ

సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు ఉన్నాయని ఈ స్థితిలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఇది అత్యంత ప్రమాదకరమన్నారు. మహాసభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన పువ్వాడ మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలపడితే సమాజానికి శ్రేయస్కారమన్నారు. బలపడేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందించుకోవాలని పువ్వాడ సూచించారు. యువతరానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఖమ్మం నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా ఆహుతులను వేదిక పైకి ఆహ్వానించారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మీనారాయణ, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మోహన్ రావు, జాకీర్ తదితరులు పాల్గొనగా మహాసభకు వరదా నర్సింహారావు, కె. సతీష్‌రెడ్డి, నామ విజయ్‌కుమార్, ఆముదాల వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

### భారీ ప్రదర్శన...

సిపిఐ నగర మహాసభలను పురస్కరించుకుని ఆదివారం అంబేడ్కర్ సెంటర్ నుంచి ముస్తఫానగర్ సెంటర్, సెయింట్ మేరీస్ హైస్కూల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కోలాట, డప్పు దళాల ప్రదర్శన ముందు భాగంలో నడువగా వందలాది మంది సిపిఐ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. సిపిఐ ప్రదర్శనతో బోనకల్ రోడ్డు అరుణ పతాక రెప రెపలతో కొత్త శోభను సంతరించుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా డెయిరీ ఏర్పాటుకు కార్యాచరణ

**-ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు**
**-లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి**
**-ఇందిరా డెయిరీ ఏర్పాటుపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష**



**ప్రజాపక్షం/ మధిర :** మధిర నియోజక వర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతంగా చేయాలని అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఆదివారం మధిర క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఇందిరా డెయిరీ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. డెయిరీకి సంబంధించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనుల పురోగతి వివరాలను డిప్యూటీ సిఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన పథకం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్‌కు కార్యాచరణ అమలు చేయాలన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలన్నారు. రెండు గేదెలతో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడ షెడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరా డెయిరీ సభ్యులకు, అసలు గేదెలు లేని వారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. రాబోయే 20 రోజుల్లో నియోజక వర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూడా పారదర్శకంగా చేపట్టాలన్నారు. పాడి పశువుల కొనుగోలు బృందంలో ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గేదెల కొనుగోలు కమిటీ పారదర్శకంగా పనిచేయాలని ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేవిధంగా గడ్డి సరఫరాకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. యువతకు ఉపాధితో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఈడి ఎస్‌ఈ కార్పోరేషన్ నవీన్‌బాబు, మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారి పురందర్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ శ్రీనివాసాచారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ

**జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు**




**ప్రజాపక్షం/కల్లూరుః** దేశంలో, రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ అని, పేదలు, దళితులు, కార్మికులు, కష్టజీవులు, బడుగు, బలహీన వర్గాల పట్ల వారి సమస్యల పరిష్కారం పట్ల నిరంతరం నికచ్చిగా పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని, సిపిఐ పార్టీని ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. మహాసభ వేము రాంబాబు అధ్యక్షతన విజ్ఞాన్ స్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ అనేక త్యాగాలు అనేక పోరాటాలు నిర్వహించిందని కమ్యూనిస్టు పార్టీ త్యాగాల వెలుగులు దేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం నినదించి పోరాడిందని దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల వ్యవసాయ కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఇట్టి ప్రయత్నాన్ని వ్యవసాయ కార్మికులు, పేదలు అడ్డుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, మరో కార్యవర్గ సభ్యులు సత్తుపల్లి నియోజకవర్గం సెక్రటరీ దండు ఆదినారాయణ లు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని, ప్రజల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు ముందుండి పోరాడుతుందని అందుకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ మహాసభలో వేము రాంబాబు, దయాకర్, బాగా సత్యవతి, నెంబర్ రామకృష్ణ, యోబు, పాలకుర్తి వీరయ్య, రాజశేఖర్, యద్దనపూడి పిచ్చయ్య, పొగడ్ల భద్రయ్య, ఖమ్మంపాడు వెంకటలక్ష్మి, కోల మాధవరావు, ఉప్పర్ నాగమణి, బాణావత్ రేణుక, అలివేలు, అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**బికెఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి యేసు**



**ప్రజాపక్షం/బోనకల్‌ః** ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బికెఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి యేసు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అఖిల పక్ష పార్టీల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పగిడిపల్లి యేసు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, నాలుగు లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాలతో పాటు, రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ సంస్థలు, ఫెడరేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పిలుపునిచ్చాయని అన్నారు. ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, సిఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి షేక్ ఖాదర్‌బాబు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బూర్గుల అప్పాచారి, ఐజెయూ మండల నాయకులు ఆకెన పవన్, కొమ్మినేని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడులో 2025,26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా తెలంగాణ సార్వత్రిక విద్య విధానం(ఓపెన్ స్కూల్) ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుటకు జూలూరుపాడు ఉన్నత పాఠశాల కేంద్రం నుండి ఓపెన్ స్కూల్ ప్రారంభం అడ్మిషన్లు జరుగుచున్నవని జూలూరుపాడు ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి లక్ష్మీనరసయ్య తెలిపారు. కావున మండలంలోని వివిధ గ్రామాలలో ఓపెన్ స్కూల్, ఇంటర్మీడియట్ విద్యలో ఉత్తీర్ణత పొందుటకు ఉన్నత చదువులకు ఉద్యోగాలలో పదోన్నతులకు ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగాం చేసుకోవాలని స్థానిక మండల తహసీల్దార్ టి శ్రీనివాస్ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. జూలూరుపాడు ఉన్నత పాఠశాల కోఆర్డినూటర్ టి లక్ష్మీ నరసయ్య, అసిస్టెంట్ కోఆర్డినేటర్ నంద్రు గురుమూర్తి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ వారిని ఈ క్రింద ఫోన్ నెంబర్‌కి 9502629607 సంప్రదించాలని కోరారు.

## డాక్టర్ రుద్ర గౌతమ్‌కు మెడికల్ ఎక్స్‌లెన్స్ అవార్డు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంలోని సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ డైరెక్టర్, ప్రముఖ ఎండి (జనరల్ ఫిజిషియన్) డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ మెడికల్ ఎక్స్‌లెన్స్ 2025 అవార్డును పొందారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ మెడికల్ ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు. పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఖమ్మం సురక్ష సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు, ఉచితంగా మందులు డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ ఆధ్వర్యంలో అందజేశారు. సుమారు 30 వేల మందికి వివిధ రకాల వైద్య సేవలను ఆయన అందించారు. డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ అందించిన సేవలకు గుర్తింపుగా మెడికల్ ఎక్స్‌లెన్స్ అవార్డు పొందారు. అవార్డు పొందిన డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్‌ను నగరంలోని ప్రముఖ వైద్యులు, పుర ప్రముఖులు, ఆసుపత్రి సహచర వైద్యులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**ప్రజాపక్షం/వైరాః** వృద్ధులకు తోడ్పాటును అందిస్తున్నామని వాసవి క్లబ్ అధికారి పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ గుట్టబడి పాఠశాల నందు ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న యాస కృష్ణకుమారి తండ్రి లక్ష్మీనరసయ్య ఐదో వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరపు శ్రీనివాసరావు, గుండెల శరణ్, తాడికొండ రాము, యాస కృష్ణకుమారి, కొణతం రాజారావు, బండారు కృష్ణారావు, మొరిశెట్టి జనార్ధన్, శ్రీను, నరేష్, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకులు, నర్సింహారావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/వైరాః** ఈ నెల9న దేశవ్యాప్తంగా జరిగే అఖిలపక్ష యూనియన్ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో వైరా దాచాపురంలో ఆటో అడ్డా వద్ద గోడ పత్రికా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్ మాట్లాడుతూ 9వ తారీఖున సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా విచ్ఛిన్నం చేయడానికి పూనుకుందని అన్ని చట్టాలను రద్దు చేస్తూ కుదించి విశ్వప్రయత్యనం చేస్తుందని, ఈ నాలుగు చట్టాలను రద్దు చేయాలని కార్మికులకు ఉపయోగపడే చట్టాలను అలాగే ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు కార్మిక కర్షక వర్గం అందరూ ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ ఏఐటియుసి యూనియన్స్ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు రాంబాబు, శ్రీను, బాబురావు, తిరుపతయ్య, బాబు, కిషోర్, వేణు, మునేసు, హుస్సేన్, గోపి, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, వెంకటి, రమేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి పొంగులేటి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌ః** ఖమ్మంరూరల్ మండలంలోని కామంచికల్‌గ్రామానికిచెందిన కురియాల నారాయణ, బాల నాగన్న, ఆకుల రవి, జంగాల లావణ్య ఇటీవల పలు కారణాల చేత మృతి చెందారు. కాగా వీరి కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒక్కొక్కరికి, రూ.10వేల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. ఈ నగదును కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులకు అందజేసి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మంత్రి తరుపున కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, తమ్మినేని నవీన్, వీరెల్లి అప్పారావు, మండల నాయకులు ప్రతాపనేని రఘు, యాదాల లంగయ్య, ప్రతాపనేని గాంధీ, మక్కా మల్లయ్య, రామారావు, లక్ష్మ య్య, నాగేశ్వరారవు, నరేందర్, ఎల్లయ్య, ఉపేందర్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో నేడు ఎంఎల్‌ఏ మాళోత్ రాందాస్ నాయక్ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయనున్నారని సింగరేణి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10:30గంటలకు రేలకాయలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన, ఉదయం 11గంటలకు జేత్రం తండాలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన, మధ్యాహ్నం 12గంటలకు మాజీ సర్పంచ్ సక్రామ్ కుటుంబానికి పరామర్శ, మధ్యాహ్నం 2గంటలకు కారేపల్లి జిన్నింగ్ మిల్లులో అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులతో సమావేశం, మధ్యాహ్నం 3గంటలకు కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం జరుగుతుందని తెలిపారు. కావున మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## భానుప్రసాద్‌కి ట్రిబుల్ ఐటిలో సీటు



ప్రజాపక్షం/మణుగూరు: గుట్టమల్లారం, మణుగూరు ప్రాంతానికి చెందిన శ్రీ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి మేడ భానుప్రసాద్ పదవ తరగతిలో అత్యుత్తమంగా 580 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఈ శుభపరిణామం ఫలితంగా అతడికి మహబూబ్ నగర్ లోని ట్రిబుల్ ఐటి (ఆర్‌జియూకెటి) లో సీటు లభించింది. ఇది మా విద్యార్థి కృషికి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి, మా ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం అని, మేడ భానుప్రసాద్ కు మా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం మని, ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, ఇది మా స్కూల్ కి గర్వకారణం అని కరస్పాండెంట్ సప్పిడి సాంబశివ రెడ్డి తెలిపారు. ట్రిబుల్ టిలో అడ్మిషన్ కి మణుగూరు లో మా శ్రీవిజ్ఞాన్ స్కూల్ నుండి ప్రతి సంవత్సరం ఒకరు అర్హత పొందటం అనందం గా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి, రజిత లు పాల్గొన్నారు.

## మణుగూరు ఐటిఐ నుంచి ఎక్సలెంట్ అవార్డు అందుకున్న విద్యార్థులు




ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు విద్యార్థులు తెలంగాణ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ వారు అందజేసిన ఎక్సలెంట్ అవార్డులను శనివారం హైదరాబాద్‌లో అందుకున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ప్రభుత్వ ఐటిఐ ల్లో చదువుకుని ఉన్నత ప్రభుత్వ రంగా సంస్థ ల్లో ఉద్యోగం పొందిన విద్యార్థులను కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానం చేశారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండడం అభినందనీయమని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ నుంచి అవార్డులు పొందిన ఎలక్ట్రిషన్ విద్యార్థి ఎస్ డి సమీర్, జె. ద్వారకామయిలను ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి లు అభినందించారు.

## ఘనంగా డా.బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి



ప్రజాపక్షం/సత్తుపల్లి: భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిదిగా హజరై, జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుజలా రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ఇమ్మినేని ప్రసాద్ రావు, ఉడతనేని అప్పారావు, షరీఫ్, హమీద్, సూర్య, ఆంగోతు రామారావు, నరుకుళ్ళ అప్పారావు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




ప్రజాపక్షం/సత్తుపల్లి: ఈనెల 9న దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రావి వీరవెంకయ్య భవన్ లో సత్తుపల్లి పార్టీ మండల కమిటీ సమావేశం అయినంపూడి సనందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, యలగం కృష్ణ, కువ్వారపు లక్ష్మణరావు, ముత్తిని శ్రీను, బండి వేలాద్రి, యలగం రాములు, కొత్తపల్లి రఘు, కేలోత్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతం

**-బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్యసేవలు అభినందనీయం**
**-ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్య నిపుణులు టి పవన్‌కుమార్**






ప్రజాపక్షం/బోనకల్: 30 ఏళ్లు దాటితే నూటికి 20 మందికి బిపి, షుగర్ బారిన పడుతున్నారని ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ టి పవన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్‌కుమార్ మాట్లాడుతూ మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్ల మార్పులతో 30 ఏండ్లు దాటగానే బిపి, షుగర్ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో 30 ఏండ్లు దాటిన వారికి నాన్ కమ్యూనికబుల్ డిసిజస్‌పై (ఎన్‌సిడి) హెల్త్ డిపార్ట్‌మెంట్ సర్వే నిర్వహిస్తుందని అన్నారు. ఈ సర్వేలో నూటికి 20 మందికి పైగా బిపి, షుగర్ బారిన పడుతున్నారని, ఏటా బిపి, షుగర్ వ్యాధుల బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నట్లు సర్వేలో వెల్లడైందని అన్నారు. గతంలో బిపి, షుగర్ 50 నుండి 60 ఏళ్లు దాటిన వారికి మాత్రమే వచ్చేవని, ప్రస్తుతం 30 ఏళ్లు దాటితేనే ఈ వ్యాధుల బారిన పడతున్నారని అన్నారు. దీనికి ప్రధాన కారణం జీవనశైలిలో వచ్చిన మార్పులేనని అన్నారు. శరీరానికి తగిన శ్రమ లేకపోవడం, అధికంగా ఒత్తిడికి గురవ్వడం, తీసుకునే ఆహారం జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ వాటికి అలవాటు పడి రోగాలను కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్యసేవలు అభినందనీయమని, ట్రస్ట్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపులో వైద్యులు టి పవన్‌కుమార్ 100 పేషంట్లకు వైద్యసేవలు అందించగా, నెలకు సరిపడ మందులను బికెఎంయూ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పగిడిపల్లి యేసు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, ఏలూరి పూర్ణచంద్రరావు, కొంగర కృష్ణయ్య, సిపిఎం నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పాచారి, షేక్ ఖాదర్‌బాబు, క్యాంపు సహాయకులు యంగల గిరి, యంగల ఉజ్వల్‌చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సీఎం రేవంత్‌రెడ్డి సవాళ్లు

**- విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేష్‌రెడ్డి**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సవాళ్ల డ్రామాను ఆడుతున్నారని, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేష్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని సాయిగణేష్‌నగర్‌లో గల మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్యారెంటీలకు వారంటీ అయిపోగా..హామీలకు అడ్రస్‌లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇక ఏముందయ్యా అంటే తెల్లారిలేస్తే కేసిఆర్‌ని తిట్టే పనిలో రాష్ట్ర సీఎం ఉన్నారని యద్దేవ చేశారు. ఇందిరమ్మ పాలనలో పేర్ల మార్పు తప్ప ప్రజల జీవన స్థితి గతులు మారలేదన్నారు. మరీ విడ్డూరం ఏంటంటే?సీఎం మాట్లాడుతూ..బట్టలూడదీసి కొడితే తప్ప ఇందిరమ్మ విలువ తెలస్తుందని అంటున్నారు. కాంగ్రెస్‌లోకి రాక ముందు మీరు విమర్శలు చేశారు కదా? మీకు అదే శాస్తి జరగడం వలనే తెలిసిందా?అని ప్రశ్నించారు. తొలుత ఏకదశిని పురస్కరించుకుని తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ శాలువతో సత్కరించారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు గూడా సంజీవరెడ్డి, ముత్యం పెద్ద కృష్ణారావు, మట్టా వెంకటేశ్వర్లు, అక్కినపల్లి వెంకన్న, షేక్ మైబల్‌సాబ్, వెంపటి ఉపేందర్, మొర్రిమేకల నాగేశ్వరరావు, బిఆర్‌ఎస్ సోషల్‌మీడియా ఇంచార్జ్ మేకల ఉదయ్ పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ ప్లాట్స్ కేటాయించాలి

**-పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి**
**-జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు**




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రాజీవ్ స్వగృహ ప్లాట్స్‌ను టిఎన్‌జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించాలని తీర్మానించినట్లు టిఎన్‌జీవోస్ యూనియన్ ఖమ్మంజిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం టిఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో టిఎన్‌జీవోస్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎన్‌జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో దాదాపు 3,500లకు పైగా సభ్యులు ఉన్నారని ఆయన తెలిపారు. సగం మందికే ప్లాట్లు వచ్చాయని రాజీవ్ స్వగృహ ప్లాట్స్‌లో నాలుగు బ్లాక్‌లు టిఎన్‌జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించాలని తీర్మానించినట్లు ఆయన తెలిపారు. మధ్య తరగతి ఉద్యోగస్తులు టిఎన్‌జీవోస్‌లో అధిక సంఖ్యలో ఉన్నారని వారికి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ప్రభుత్వం టిజిఈ జేఏసి నాయకత్వానికి హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, 57 డిమాండ్లు అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చాటాలన్నారు. పిఆర్‌సి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం సాచివేత ధోరణితో వ్యవహరిస్తే వాయిదా వేసిన ఉద్యమ కార్యాచరణను తిరిగి పునః ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఇటీవల టిఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కమిటీలో ఖమ్మంజిల్లా నాయకులు గంగవరపు బాలకృష్ణ, జై పాల్ విజయ్‌కుమార్‌కు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలో బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ, జైపాల్ లను సత్కరించి అభినందించారు. ఉద్యోగ పదోన్నతి పొందిన పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు నాగరాజు లను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు యర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాశరావు, బాదవత్ కరణ్ సింగ్, ఎస్. లలితకుమారి, సహాయ కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దినేని రాధాకృష్ణ, ఆఫీస్ సెక్రటరీ రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీ సాయికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులు బెజ్జంకి ప్రభాకరాచారి, ఆంజనేయులు, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ప్రకృతి పండుగ 'సీత్లా పండుగ'



ప్రజాపక్షం/కారేపల్లి : బంజారా(లంబాడి, సుగాలీ) సీత్ల, పండుగ ఇతర పేర్లు దాటుడు పండుగ, పశువుల పండుగ ప్రారంభం ఆషాడమాసము, పెద్ద పూసా కార్తీలో జరుపుకునే రోజు ఆషాడమాసము జూలై నెలలో మంగళవారం రోజు జరుపుకుంటారు. పూర్వం కాలంలో బంజారా లంబాడీ ప్రజలు అటవీ ప్రాంతంలో పశువులను మేపుతూ అటవీ భూమిని సాగు చేస్తు కుటుంబాలను పోషించికుంటూ కాలం గడిపేవారు. వీరి వద్ద పెద్ద సంఖ్యలో గోవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు ఉండేవి. ఆవుల పాల తో నెయ్యి తయారు చేసి వారం వారం జరిగే సంతలో అమ్మి వారు పశువుల పేడను పంట భూములకు ఎరువులుగా ఉపయోగించేవారు. కాల క్రమేణా వీరి పశువులు తరుచు పలు రకాల వ్యాధులు సోకి రోగాల బారిన పడు తు వందల సంఖ్యలో మరణిస్తూ ఉండేవి. ఇలా తాండల్లో ఉన్న పశువులు రోగాలతో రోజు మృత్యువాత పడటంతో తాండలోని పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో తాండ నాయక్‌తో పాటు తాండ వాసులు తల్లడిల్లిపోతూ దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఒక రోజు తండా పెద్దాయనకు రాత్రి కలలో సాక్షాతు ఏడుగురు దేవతలు(సాతి భవాని) ప్రత్యక్షమై అందులో చిన్న దేవత సీతా భవాని ప్రత్యేకించి ఆ పెద్దాయనతో మాట్లాడి తనను తాండ సమీప ప్రాంతంలో చెరువు ఒడ్డున ఒక చెట్టు క్రింద ఏడు దేవతలను ప్రతిష్టించి పూజించి జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చినచో పశువులను రక్షిస్తానని, మీరు కోరుకున్న కోరికలు నురవేరుతాయని చెప్పడంతో ఆ తాండ పెద్దాయన సీతా తల్లి కలలో చెప్పిన విషయాలను తాండ నాయక్‌కు చెప్పడంతో నాయక్ ఆధ్వర్యంలో తాండ ప్రజలందరిని కూర్చండ బెట్టి జరిగిన సంఘటనను అందరికి వివరించి, తనను తాండ సమీప సీత తల్లి చెప్పిన విధంగా సీత పండుగను చేయ డం మొదటు పెట్టారు. నాటి నుండి నేటి వరకు లంబాడీ గిరిజనులు ఈ పండుగను సాంప్రదాయ బద్ధంగా ఆషాడమాసము జూలైలో పెద్ద పూసాల కీర్తిలో మంగళవారం రోజున ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పండుగ ఉద్దేశ్యం పశు సంపదకు గాలికుంటు వ్యాధి రాకుండా పశు సంపద బాగా వృద్ధి చెందాలని, వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి కరుణించాలని, తాండ ప్రజలందరినీ దేవత సల్లగా ఉండేలా దీవించాలని, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదనీ, ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలని తాండ వాసులు వారి పశువులను ఒకే చోట చేర్చి అందరూ కలిసి సీత్భా భవాని దేవతను పూజిస్తారు. తాండలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పశుసంపద పెరగాలనీ, దూడలకు పాలు సరిపోను ఉండాలనీ, గడ్డి బాగా దొరకాలనీ, క్రూర మృ గాల బారిన పడకుండా ఉండాలనీ, అటవీ సంప ద తరగకూడదని మొక్కులు తీర్చుకుంటారు. బంజారాల ఏడుగురు దేవతలలో సీత ఒకటి, తాండలో ఏ కార్యం జరిగినా పెళ్ళి, పెట్టుకలు, చావులు, పండుగలు అయినా సామూహికంగా తాండ పెద్ద నాయక్ ఆధ్వర్యంలో జరుపుకుంటారు. వారి సంస్కృతి సాంప్రదాయం ప్రకారం వారు ఏడుగురు దేవతలను పూజిస్తారు. అందులో సీతా భవాని పండుగ ఊరి పొలిమేరలో పశువులతో జరుపుకుంటారు. లంబాడీలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు. అవి 1. మేరమ్మ, 2 త్వళ్ళ, 3 సీతా, 4 అంబా భవానీ, 5 హింగ్భా, 6 ధ్వాళాంగర్, 7 కంకాళీ, ఏడుగురు దేవతలతో పాటు ముందు భాగంలో లుకడ్యా దేవుని ప్రతిష్టించి పూజలు చేసి నైవేధ్యాలు సమర్పిస్తారు. తాండలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పశు సంపద పెరగాలని, దూళ్ళకు పాలు సరిపోను ఉండాలని, గడ్డి బాగా దొరకాలని, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలనిఅటవీసంపదతరకూడదని, సీత్భాతల్లికి మొక్కులు తీర్చకుంటారు.

## కార్మికుల కోసం పోరాడేది ఏఐటియుసినే..




ప్రజాపక్షం/సుజాతనగర్: కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ అన్ని తక్షణమే రెగ్యులేషన్ చేయాలి అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్లో సుజాతనగర్ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఏఐటీయూసీ మండల మహాసభ కూరపాటి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ఒక కార్మిక కుటుంబం బతకాలంటే కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. ఇవ్వాళ మార్కెట్లో ఉన్న రేట్లు కనుగుణంగా కార్మికులు కూడా వేతనాలు పెంచాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశానికి తోడ్పడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకూడదని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా రవాణా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలి దేశానికి ఆర్థికంగా తోడ్పడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకూడదన్నారు. ప్రైవేటుపరం చేయకూడదన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలుచేసి నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించే పంటకి గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. పనికిహార పథకం కింద అదేవిధంగా గ్రామ పంచాయతీలు పనిచేసే కార్మికులకి ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామపంచాయతీలో పని చేస్తే కార్మికులకి చేతికి గ్లౌజులు, కాళ్లకు బూట్లు, ముక్కుకు మాస్కో, సబ్బులు అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల వర్కర్లు పనిచేసేటప్పుడు పర్యవేక్షణతో తగులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు లేక ప్రైవేట్ పాఠశాల సాధిస్తున్న విద్యార్థులకు ఫీజు కట్టలేక, యూనిఫామ్స్ బుక్స్ కొనలేక, ఇల్లు కూడా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు, ఏఐటీయూసీ సుజాతనగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వీర్ల మల్లేష్, కుమారి హనుమంతరావు, సిపిఐ మండల కార్యదర్శి దసురు సహాయ, కార్యదర్శి శ్రీను, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గణేష్, ఏఐటీయూసీ, ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు మహాసభలో పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా..రైతులు ఆందోళన చెందొద్దు

**పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి**



ప్రజాపక్షం/పెనుబల్లి: పెనుబల్లి మండలంలో వానాకాలం జూన్ మాసంలో యూరియా ఎరువుల అమ్మకాలు 2023 సంవత్సరంలో 67.455 మెట్రిక్ టన్నులు, 2024 సంవత్సరంలో 162.405 మెట్రిక్ టన్నులు, జూన్ 2025 సంవత్సరంలో 172.845 టన్నుల యూరియా అమ్మకం జరిపినట్లు పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవిఎస్ ప్రసాద రాజు తెలిపారు. ప్రాథమి వ్యవసాయ సహకార సంఘం, పెనుబల్లి, కారాయిగూడెం ద్వారా 90.63 టన్నులు ప్రైవేట్ వ్యాపారులు ద్వారా 82.215 టన్నుల యూరియా సరఫరా చేయబడిందని తెలిపారు. యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. నెలవారీగా యూరియా అందుబాటులో ఉంచటానికి వ్యవసాయ శాఖ కృషిచేస్తుందన్నారు. పంట కాలం మొత్తం యూరియాను ఒకే నెలలో కావాలని రైతులు ఆందోళన చెందడం వలన ఇబ్బంది తలెత్తుతుందన్నారు. కావాల్సినంత మేరకు యూరియా తెప్పించుటకు ఎప్పటికప్పుడు జిల్లా వ్యవసాయం సహకారం సంఘానికి తెప్పించడం జరుగుతుందన్నారు. రైతులు సంయమనం పాటించాలని ఏఓ కోరారు. దయచేసి రైతులు ఆందోళన చెందవద్దన్నారు. కావాల్సిన ఎరువులు సకాలంలో తెప్పించగలమని ఏఓ తెలిపారు.

## కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్‌లను కలిసిన డబ్ల్యూసిఆర్ బృందం



ప్రజాపక్షం/కరకగూడెం: వరల్డ్ కన్స్యూమర్స్ రైట్ ఫౌండర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, నేషనల్ అడ్మిన్ చైర్మన్ పూర్ణచందర్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరల్డ్ కంజ్యూమర్ రైట్స్ జిల్లా అధ్యక్షులు సారక లింగయ్య ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, జనరల్ సెక్రెటరీలు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ని, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వినియోగదారులను చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, వారు ఎక్కడా కూడా నష్టపోకుండా చూసే బాధ్యత మీ సంస్థ పై ఉందని వారు తెలిపారు. అలాగే ప్రభుత్వం తరపున మా సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం,డిప్యూటీ చైర్మన్ సిహెచ్ దామోదర్, డిప్యూటీ చైర్మన్ వీర్ల నరసింహారావు, వైస్ చైర్మన్ యమ్ గోపి, వైస్ చైర్మన్ వై సురేష్, వైస్ చైర్మన్ కుమార్ నాయక్, జనరల్ సెక్రెటరీ పి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్, బిపి నిర్ధారణ శిబిరం




ప్రజాపక్షం/మణుగూరు: లయన్ క్లబ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన మణుగూరులోని పూల మార్కెట్ ఏరియాలో శ్రీదేవి మెడికల్ షాప్ వద్ద ఆదివారం ఉచిత షుగర్, బిపి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో ఉచితంగా ఈ పరీక్షలు రోగుల సౌకర్యార్థం నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ డాక్టర్స్ షేక్ మీరా హుస్సేన్ తెలిపారు. ఈ ఉచిత రోగా నిర్ధారణ శిబిరంపట్ల రోగులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఉచిత షుగర్, బిపి రోగ నిర్ధారణ శిబిరంలో 30 మంది రోగులకు రోగ నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రెసిడెంట్ షేక్ మీరా హుస్సేన్, సెక్రెటరీ ఎం శ్రీనివాస్, ట్రెజరర్ ఆడవాళ్ళ నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు ముత్తం శెట్టి నాగేశ్వరరావు, టెక్నీషియన్ శేరు రవి, క్లబ్ సభ్యులు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/సుజాతనగర్: ఏఐటీయూసీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుజాతనగర్ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా లాలు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, గౌరవ సలహాదారుడుగా గణేష్, కాంతారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గా, సహాయ కార్యదర్శిగా బాలు, లక్ష్మి ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితో పాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతను ఇచ్చినందుకు గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.

## దేశ భక్తి ముసుగులో అరాచకాలు సృష్టిస్తున్న బీజేపీ



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: దేశభక్తి ముసుగులో బీజేపీ అరాచకాలు సృష్టిస్తూ ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటుందని, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలంలోని రెడ్డిపల్లిలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో జరగుతున్న శిక్షణ తరగతుల్లో రెండోరోజు మతం మతోన్మాదం అనే క్లాస్‌ను బోధించారు. ఈ క్లాసుకు ప్రిన్సిపాల్‌గా సీపీఎం ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో మతోన్మాదం పెట్రేగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషలిజం, సెక్యులరిజం అనే పదాలను రాజ్యాంగం నుంచి తొలగించేందుకు బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. కావున కాపాడుకునే బాధ్యత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అగ్రవర్ణాలలోని పేదలపై ఉందన్నారు. అలాగే పార్టీ నిర్మాణం క్లాస్‌ను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు బోధించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే లబ్ధిదారుల ఎంపిక

- దళారుల మాటలకు మోసపోకండి
- దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు
- కొన్ని సమస్యలున్నాయి పరిష్కరించండి
- ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగానే జరిగిందని, దశలవారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇందిరమ్మఇళ్ల తొలివిడతలో భాగంగా లబ్ధిదారులకు హక్కుపత్రాలు, నిర్వాసితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో మంత్రి చేతుల మీదుగా జరిగింది. ముందుగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనల మేరకు లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. తాము ఇళ్ళిపిస్తామంటూ ఎవరైన డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే పోలీస్ కేసులు పెట్టాలని సూచించారు. పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తిశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి మాటిచ్చారని, ఇక్కడే ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుకున్నట్లుగా అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుందని, ఉద్యోగులకు కూడా హెచ్‌ఆర్ఎస్ పెరుగుతుందని, అదే విధంగా టాక్స్‌లు పెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ఒక్క రూపాయి కూడా టాక్స్ పెరిగే ప్రసక్తే లేదన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు మేలు చేసేందుకు కలిసిమెలిసి పనిచేద్దామని అనడంతో ఇప్పుడే కాదు రాబోయే రోజుల్లో సైతం కలిసిమిలిసే ఉంటాం అని మంత్రి ప్రక్క నుండి అనడంతో సభా ప్రాంగణంలో నవ్వులు పూశాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని మంత్రి పరిష్కరించాలని ఎంఎల్‌ఏ కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపాలని, బిపిఎల్ కోటా క్రింది సాధరణ ధరలకు వారికి స్థలాలు కేటాయిస్తే మేలన్నారు. ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలవారు ఉంటున్నారని, స్లాబ్ ఉన్న ఇళ్లకు మరో ఇంటిని ఇచ్చే అవకాశం లేదనే నిబంధన ఉందని, కానీ కొడుకులకు వివాహం అయితే ఈ నిబంధనల వల్ల ఇబ్బంది ఉందని, దీనిని పరిగణలోనికి తీసుకుని వివాహమైన కుమారులుంటే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీచేయాలన్నారు. ఇది సంగరేణి ఏరియా అని, సింగరేణి భూముల్లో చాలా కాలంగా పేదలు నివాసలు ఏర్పాటు చేసుకుని ఉన్నారని, కొందరు స్థలాలు ఆపుకున్నారని, అలాంటి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే క్రమబద్ధీకరణ కావాలని అంటున్నారని, అలాంటివారు కూడా ఇందిరమ్మ ఇళ్లను కట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచలో జీఓ 76 వలన ప్రతీ సారి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇది ఇబ్బందిగా మారిందన్నారు. ఎన్నికల వచ్చినప్పుడు దానిని మ్యూట్ లో పెడుతున్నారని, ఎన్నికల తర్వాత అన్‌మ్యూట్ చేస్తున్నారని చెప్పారు. దీనిపైప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి పొంగులేటిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సమస్యల పరిష్కరానికి కృషి చేయనున్నట్లు వేధికపై నుండే హామీ ఇచ్చారు. సభా సమావేశం ప్రారంభానికి ముందు ఎంఎల్‌ఏ హాజరైన ప్రజల మధ్యలో కలియ తిరుగుతూ అందరినీ అప్యాయంగా పలుకరించి కరచాలనం చేశారు. ముందుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు చేకూరుతుందని, ఎవ్వరూ ఎలాంటి నిరాశకు గురికావాల్సిన పనిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలన్నీ విడతల వారిగా అందుతాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ క్రీడల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**అభినందించిన జిల్లా క్రీడల అధికారి**



**ప్రజాపక్షం/పాల్వంచ :** హన్మకొండ నెహ్రూ స్టేడియంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లా క్రీడాకారులు 20 మంది పాల్గొన్నారు. మెరుగైన ప్రతిభ కనభరిచి మూడు రజిత, రెండు కాంస్యం మొత్తం ఐదు పథకాలు సాధించారు. ఈ సంధర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కిడ్స్ జావెలిన్ త్రో లో రజిత పథకం సాధించిన కొత్తగూడెంకు చెందిన సిహెచ్. కృతిక, కిన్నెరసాని, కాచనపల్లికి చెందిన డి. లోకేష్, వై. శృతిహాసన్, త్రయాతలాన్‌లో రజిత పథకాలు, 60 మీటర్ల పరుగుపందెంలో భద్రాచలానికి చెందిన కాంస్య పథకం ట్రైయాతలాన్‌లో కాంస్య పథకాన్ని సాధించిన కిన్నెరసానికి చెందిన కే. దిలీప్ లతో పాటుగా కోచ్‌లు డి. మల్లిఖార్జున్, పి. నాగేంధర్, జే. నాగరాజు, గిరి ప్రసాద్, ప్రసాద్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ ప్రసాద్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాక్రిష్ణ, జనరల్ సెక్రటరి కే. మహిధర్ పాల్గొన్నారు.

# వీరభద్రం కుటుంబానికి పరామర్శ





**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్‌ల మాతృమూర్తి అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రాఘుసహాయం రాఘురాంరెడ్డి, ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య, డిసిసిడి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్తలింగాల సెంటర్‌లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు, జగన్నాథరెడ్డి, గోపిరెడ్డి , మాలోత్ సరి రాం, రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, మద్దిని నరసింహారావు, సత్తి వీరబాబు, బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు, గుగులోత్ రవి, సుశీల, జరుపల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, తోటకూరి శివయ్య, శీలం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** నేడు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. అధికాలుపై నమ్మకంతో ప్రజలు వ్యయప్రయాసలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చి దరఖాస్తులు అందిస్తుంటారని, ప్రజలనమ్మకాన్ని ఒమ్ముచేయకుండా అధికారులు విధిగా హాజరై సమస్యల పరిష్కరానికి కృషి చేయాలన్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## మండల అధ్యక్షుడిగా సాంబశివరావు



**ప్రజాపక్షం/కరకగూడెం:** మండలంలోని రాళ్ళవాగు పెద్దమ్మ తల్లి గుడి దగ్గర ఆదివారం కరకగూడెం ఆటో డ్రైవర్లు అందరు కలిసి ఓటింగ్ పద్ధతి ద్వారా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కొమరం సాంబశివరావు, ఉపాధ్యక్షుడిగా నిట్టా సౌందర్యరావు, ప్రధాన కార్యదర్శిగా గుడ్ల రంజిత్, కోశాధికారిగా సాధనపల్లి లక్ష్మి నారాయణ, సహాయ కార్యదర్శి యుజ్జ సాయికుమార్, సలహాదారుగా గుమ్మడి వెల్లి శ్రీను, కమిటీ సభ్యులు నర్సింహులు, సాంబ, కుమార్, సుకుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సాంబశివరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ అందరూ ప్రయాణికుల పట్ల సత్రవర్తనతో మెలిగేలా క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తానని, యూనిఫాం నిబంధన ప్రతి డ్రైవర్ పాటించేలా చూస్తానని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు చిట్టిబాబు, సమ్మయ్య, సాగర్, రవి, వేణు, శ్రీను, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్థంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అన్నారు. భారత ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా, ఉప ప్రధానిగా పని చేశారన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం పట్ల నిబద్ధత కలిగిన నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, సయ్యద్ గౌస్, ముజాహీద్ హుస్సేన్, గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి సంతోష్, జెర్రిపోతుల అంజనికుమార్, మిక్కిలినేని నరేంద్ర, కొంటెముక్కుల నాగేశ్వరరావు, బానాల లక్ష్మణ్, నరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం భూమి పూజ



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండల పరిధిలోని సమితి సింగారం పంచాయతీ, గుట్టమల్లారం పంచాయతీలో ఆదివారం సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిలకు చట్టబద్దత రిజర్వేషన్ కల్పించాలి

**-రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పార్టీల రిజర్వేషన్ కాకుండా బిసిలకు చట్టబద్దత రిజర్వేషన్ కల్పించాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ తెలిపారు. పూలే అంబేడ్కర్ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని ఎన్నెస్పి గెస్ట్‌హౌజ్ నందు లింగనబోయిన లక్ష్మణ్ అధ్యక్షతన బిసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ హాజరై మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిసిలకు ఏమాత్రం రిజర్వేషన్‌లు ఇచ్చే చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. తక్షణం అసెంబ్లీలో జివో పాస్ చేయాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ విద్య, ఉపాది రంగాల్లో కూడా అమలు చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అగ్ర కులాల్లో పేదల శాతాన్ని లెక్కించి అంత మేరకు అమలు చేయాలన్నారు. వెనకబడిన తరగతులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుంటేనే బహుజనుల విముక్తి ఉందన్నారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్‌జెసి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంలో ఒకే ఒక సామాజిక వర్గం అన్ని రంగాల్లో విస్తరించిందన్నారు. అందుకే క్రింద కులాలకు ఆత్మ గౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అందుకే బహుజన కులాలు ఐక్యమై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను, బహుజన పోలిటికల్ రాష్ట్ర నాయకులు పోరకంటి రాంబాబు, బిసి నాయకులు పెరుగు వెంకటరమణ, రమేష్, రమణ, బాబూరావు, ఉపేందర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

**-సిపిఐ మధిర మండల మహాసభలో జమ్ముల జితేందర్‌రెడ్డి**







**ప్రజాపక్షం/ మధిర :** సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మధిర క్లబ్‌లో సిపిఐ మధిర మండల 18వ మహాసభ పెరుమాళ్లపల్లి ప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. మహాసభల ప్రారంభ సూచికగా నల్లబోతు రత్తమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతుందన్నారు. బిజెపి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమారుస్తున్నట్లు ఆయన ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు, త్రాగునీరు, విద్య, వైద్యం మరింత మెరుగుపర్చాలన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని ప్రజా సమస్యల కోసం పార్టీశ్రేణులు నిరంతరం పోరాటాలు సాగించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి, ఏపూరి రవీందర్ తదితరులు ప్రసంగించారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు చావా మురళికృష్ణ, ఎంఏ రహీం, మడుపల్లి లక్ష్మణ్, జల్లా బ్రహ్మం, పరుచూరి రాము, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బీజవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం మొక్కలు నాటారు. తొలుత ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గొప్ప రాజకీయ వేత్త అన్నారు. కేంద్రం అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేసేలా పథకాలు ప్రారంభిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి, వివరించాలని సూచించారు. మోసపూర్తి హామీలు ఇచ్చి... ప్రజలను మోసం చేసిందని అన్నారు. హామీలు అమలు చేయమంటే, డైవర్షన్ పాలిటిక్స్ ను చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు రానున్న స్థానిక సంసల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక పోరులో బీజెపీ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, షేక్ షర్ఫుద్దీన్, బాజా రామకృష్ణ, కొండా హర్ష, కందరబోయిన వెంకటరమణ, కల్యాణం నాగేశ్వరరావు, ఎలిగేటి నరసింహారావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి. జీ. క్రాంతి, గెల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల కేంద్రమైన కామేపల్లితో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం మొహరం పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు. పీరిలను గ్రామ పురవీధుల్లో డప్పు వాయిద్యాలు, డీజేలతో ఊరేగించారు. భక్తులు పీరీలకు బిందెలతో నీళ్లు పోసి ధూప దీపాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్దీపకము -2 పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఉద్దీపకము 2 పుస్తకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని బంగారు చెలక పంచాయితీ చింతపెంటిగూడెం లో హై లెవల్ బ్రిడ్జీ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓను మంత్రి అభినందించారు. గిరిజన విద్యార్థుల మేలకు కోసం ప్రత్యేక పుస్తకాలు అచ్చు వేయించి వారి చదువులను మందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయడం గర్వకారణం అన్నారు. రాబోయే రోజుల్లో గిరిజన మేలుకోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో పాటు పలువురున్నారు.

# సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టిసారించాలి




**ప్రజాపక్షం/మణుగూరు:** సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యం పై అధికారులు దృష్టి సారించాలని మండల టిడిపి సీనియర్ నేత మల్లిడి లోకేష్ కోరారు. ఆదివారం మణుగూరు మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని మున్సిపాలిటీ, పలు పంచాయతీలు ఎక్కడికక్కడ చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. ఇళ్ల మధ్యలో మురుగు గుంతలు, ఖాళీ ప్రదేశాల్లో అడవిని తలపించే గుబురు చెట్లు కనిపిస్తున్నాయి అన్నారు. వీటిని మున్సిపల్ అధికారులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చేయాల్సి ఉందన్నారు. స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఒక్కసారి కూడా ఫాగింగ్ చెయ్యలేదని, జ్వరపీడితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారాని వాపోయారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, మురుగునీటి మళ్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు యాలమాటి పూర్ణచంద్రరావు, మండల సీనియర్ నాయకులు యార్లగడ్డ రాజా, పట్టణ కార్యదర్శి పాల్వాయి సుధాకర్, బచ్చల సుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మెను జయపద్రం చేయండి




**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఈనెల 9న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయపద్రం చేయాలని టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి యూసఫ్‌లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు, ఏఐటియూసి, టియుసిఐ, కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగే భారీ కార్మిక ప్రదర్శనను జయపద్రం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శది పోతుగంటి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మనోహర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**ప్రజాపక్షం/పాల్వంచ :** గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ కుటుంబ సభ్యులను రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి రఘు రాంరెడ్డిలు ఆదివారం పరామర్శించారు. ముందుగా మనోహర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పొంగులేటి వెంట ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి నాగా సీతారాములు, నాయకులు బొర్రా రాజశేఖర్, కొండం వెంకన్న గౌడ్, తూము చౌదరి, కందుకూరి రాము, శాంతివర్ధన్, వై. వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, వాసమల్ల సుందర్‌రావు తదితరులున్నారు.

# జన్కో యాజమాన్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



**- ఎంఎల్‌ఏ కూనంనేని**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జన్కో యాజమాన్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి ఎంఎల్‌ఏ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ కేటిపిఎస్ వద్ద బాధితులు చేపట్టిన నిరసన శిబిరాన్ని ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషాతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ కేటిపిఎస్ 6వ దశ స్థానిక నిర్మాణ కార్మికులకు, కేటిపిఎస్ ఐడి నెంబర్లుకు, ఆర్టిజన్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు అండగా సిపిఐ ఉంటుందని, యాజమాన్యం ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. ఈ సమస్యను కేటిపిఎస్ యాజమాన్యం దృష్టికి తీసుకెళతామని. ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్లు ఎంఎల్‌ఏ బాధితులకు హామీ ఇచ్చారు. అనంతరం ఎంఎల్‌ఏని నిరసన కారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుమల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల చరిత్ర అజరామరం

**-సిపిఐ తల్లాడ మండల మహాసభలో శింగు**





**ప్రజాపక్షం/తల్లాడ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చరిత్ర అజరామరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు తెలిపారు. మండల కేంద్రమైన తల్లాడలో ఆదివారం పోటు ప్రసాద్ ప్రాంగణంలో సిపిఐ తల్లాడ మండల మహాసభ నిర్వహించారు. మహాసభకు ముందు సిపిఐ సీనియర్ నాయకులు నల్లమోతు నర్సింహారావు జెండా ఆవిష్కరించారు. అనంతరం నల్లమోతు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో శింగు నర్సింహారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో భాతర కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి విశేషమైన చరిత్ర ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆహర్నీశలు పోరాటం సాగించిన చరిత్ర సిపిది అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్న సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ విజయాలను . వివరిస్తూ భవిష్యత్తుకి బాటలు వేయాన్నారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు మతోన్మాద శక్తులను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసేవిధంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలన్నారు. అమెరికా సామ్రాజ్యానికి తొత్తుగా పనిచేసే వ్యవహారాన్ని మోడీ మార్చుకుని భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, దండు ఆదినారాయణ, జాగర్లమూడి రంజిత్‌కుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసాగా మారిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల ప్రక్రియ

**ప్రజాపక్షం/పాల్వంచ :** పట్టణంలో స్కౌట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామక ధరఖాస్తుల స్వీకరణ రసాభాసాగా మారింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, డిస్ట్రిక్ట్ స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజేషన్ జిల్లా ఆర్గనైజర్ నేతృత్వంలో పాల్వంచ మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఓ హోటల్‌లో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో అసలైన స్కౌట్ నిర్వాహకులమంటూ కొందరు రంగప్రవేశం చేశారు. స్కౌట్ పేరుతో ఉద్యోగాల కల్పనపై ధరఖాస్తుల స్వీకరణపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనితో ఇరువురి మధ్య వివాదం చెలరేగింది. వాదోపవాదాలు చోటు చేసుకొన్నాయి. వివాదం కాస్తా పోలీస్ స్టేషన్‌కు చేరుకొంది.



**దళితుడనని కుట్రలు...**

దళితుడనని ఓర్వలేక కొందరు నాపై కుట్రలు చేస్తున్నారని ది స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమీషనర్ గద్దల రమేష్ ఆరోపించారు. స్కౌట్, గైడ్స్ ఆర్గనైజేషన్ వారు ప్రతి మండలం నుండి డిగ్రీ ఉత్తీర్ణులైన నిరోద్యోగులకు ఉపాధి కల్పన కోసం ఉద్యోగావకాశం కోసం ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. దీనిని ఓర్వలేని కొందరు సంస్థకు సంభందించిన వారిమంటూ చెపుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సంస్థకు భారత్ స్కౌట్ గైడ్స్ ఆర్గనైజేషన్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు.ఉద్యోగాల నియామకానికి ఎవరికి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అర్హతన బట్టి ఎంపిక చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

# అక్రమ కట్టడాలపై మౌనమేల..?

**ప్రజాపక్షం/పాల్వంచ :** దినదినాభివృద్ధి చెందుతున్న పాల్వంచలో ప్రభుత్వ భూములను చెరబడుతున్న అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలెక్టర్ కార్యాలయం నిర్మాణంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీనితో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. నిలువరించాల్సిన అధికార గణం వారికి లోపాయికారిగా వత్తాసు పలుకుతుండటంతో ప్రభుత్వం అసైన్డ్ భూముల్లో బడాబాబులు పాగా వేస్తున్నారు. వెంచర్లు వేసి ధర్జాగా విక్రయిస్తున్నారు. అక్రమంగా కొల్లగొట్టిన సంపాదనతో అందిన కాడికి దోచుకొంటున్నారు. ఖాళీజాగా కనబడితే కబ్జా చేస్తున్నారు. పాల్వంచలో ఓ కళాశాల దగ్గర 817 అసైన్డ్ భూమిలో ఓ కేటిపిఎస్ ఏడిఈ స్థాయి అధికారి ఓ భారీ భవంతిని అక్రమంగా నిర్మిస్తున్నారు. కళ్ళెదుట కనపడుతున్నా కన్నెత్తి చూడటం లేదని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులపై విమర్శలు తలెత్తుతున్నాయి. అక్రమార్కులు ఇచ్చే ముడుపులకు ఆశపడి అటువైపు చూడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుమారు మూడు వేయిల ఎకరాలున్న సర్వే నెంబర్ 817 అక్రమార్కులకు వరంగా మారింది. దీనితో దొంగ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణలకు తెరలేపుతున్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో అణదికారికంగా వెంచర్లు వేసి విచ్చల విడిగా సామాన్యులను బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా కేఎల్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో అసైన్డ్ భూమిని ఆక్రమించిన కేటిపిఎస్ ఏడిఈ స్థాయి అధికారి ఒకరు రాజసౌధాన్ని తలదన్నే రీతిలో భారీ భవన నిర్మాణం చేపడుతున్నారు. దీని వెనుక అధికారుల ప్రమేయం ఉందని , అక్రమార్కులు పెద్ద ఎత్తున అందించిన ముడుపులను పుచ్చుకొన్న సంభంధిత అధికార గణం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఓ నిరుపేద తన కనీస అవసరాల కోసం చిన్న ఇల్లు నిర్మాణం చేసుకుంటే అనుమతులు లేవని కూల్చివేతలకు సిద్ధపడుతున్న మున్సిపాలిటి అధికారులు బడాబాబులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోనేందుకు వెనకాడటంలో మతలబు ఏంటని ప్రశ్నిస్తున్నారు. చట్టం ఉన్నోడి చుట్టమయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పంధించి అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అందుబాటులోకి రాని టిపిఓ...**

ఈ విషయంపై కార్పోరేషన్ పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయ టిపిఓ నవీన్ కుమార్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరటానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** బంగారుచెలక గ్రామంలో ఇటీవల మృతి చెందిన చోడవరపు రాంబాబు ఎంఎల్ కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. దశదిన కార్యక్రమంలో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్‌తో కలిసి ఆ గృహానికి చేరుకున్న ఆయన రాంబాబు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ సానుభూతి పరునిగా ఉన్న రాంబాబు మంచి మనస్సున్న వాడని చెప్పారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోవడం బాధాకరమని, మనోధైర్యంతోఉండాలని చెబుతూ కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు.

# ఘనంగా శ్యాం ముఖర్జి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** భారత దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప దేశ భక్తుడు శ్యాం ప్రసాద్ ముఖర్జి అని బిజేపి జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శ్యామ్ ప్రకాష్ ముఖర్జి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొనిశెట్టి మాట్లాడుతూ ... దేశ సమగ్రతకు, దేశ ఐక్యత కోసం తన ప్రాణాలర్పించిన ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు భూక్యా సీతారామ్ నాయక్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, నియోజక వర్గ కో కన్వీనర్ బుడగం రవి కుమార్, నాయకులు దోమల రమేష్, భూక్యా వెంకట్, దున్నపోతుల రాజు, కాల్వ ప్రసాద్, బత్తుల వెంకటేశ్వరరావు, గుండు రాజు, బానోత్ వెంకట్, నాగూర్‌మీరా, శేఖర్, గిరిగౌడ్, గందమల్ల రాము, ప్రతాప్, వెంకన్న, సీతారాములు, వెంకటేష్, డి. శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి పట్టా అందుకొన్న వికలాంగుడు



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఓ వికలాంగుడికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సొంతింటి కల నెరవేరింది. కొత్త గూడెం క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఇండ్ల పట్టాల పంపిణిలో ఎంపి డిఓ కే. విజయభాస్కర్‌రెడ్డి వికలాం గుడు బొల్లి రాముకు ఇంటి పట్టాను అందజేశారు. మండల పరిధి లక్ష్మి దేవిపల్లి (ఎస్)కు చెందిన రాము స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషించుకొంటున్నాడు. నిరుపేద రాముకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావటంతో ఆయన కుటుంబ సభ్యులు ఆనందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వంశీక్రిష్ణ, ఇంచార్జి ఎంపిఓ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆశీర్వాదం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల కేంద్రంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తాండ్ర కృపాకరరావు మనవరాలి నూతన వస్త్రాలంకరణ వేడుకలో ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, సీనియర్ నాయకులు తూళ్లూరి బ్రహ్మయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.